ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:18.08.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెన్నై లో ఈరోజు భారత తీర రక్షక దళానికి చెందిన అత్యాధునిక మారిటైమ్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తారు.
2. నేపాల్ విదేశాంగ మంత్రి డాక్టర్ ఆర్జూ రాణా దేవుబా ఐదు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఈరోజు మన దేశానికి వస్తున్నారు.
3. జమ్మూ కాశ్మీర్, హర్యానా శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల సంఘం ప్రకటించింది.
4. చైనాలోని చెంగ్డూలో ఎల్లుండి నుంచి ప్రారంభమయ్యే ఆసియా బ్యాడ్మింటన్ పోటీల్లో మన దేశం నుంచి 39 మంది క్రీడాకారులు పాల్గొంటారు.

**RAJNATH VISIT :** రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెన్నై లో ఈరోజు భారత తీర రక్షఖదళానికి చెందిన అత్యాధునిక మారిటైమ్ రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్‌ను ప్రారంభి స్తారు. అలాగే చెన్నైలో సముద్ర కాలుష్య స్పందన కేంద్రాన్ని , పుదుచ్చేరిలో కోస్ట్ గార్డ్ ఎయిర్ ఎన్‌క్లేవ్‌ను కూడా ప్రారంభి స్తారు. చెన్నై సముద్ర కాలుష్య సంఘటనలు, ముఖ్యంగా తీరప్రాంత రాష్ట్రాలకు అనుకొని ఉన్న జలాల్లో చమురు , రసాయనాలు చిందటం వంటి సంఘటనలకు ప్రతిస్పందించడంతో సమన్వయం సాధించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. అనంతరం దివంగత ఎం. కరుణానిధి జయంతి సందర్భంగా రక్షణ మంత్రి- స్మారక నాణేన్ని కూడా విడుదల చేస్తారు. **(NSD)**

**NEPAL FM - INDIA VISIT :** నేపాల్ విదేశాంగ మంత్రి డాక్టర్ ఆర్జూ రాణా దేవుబా ఐదు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఈరోజు మన దేశానికి వస్తున్నారు. ఈ పర్యటన లో భారత్ - నేపాల్ మధ్య సాధారణ, ఉన్నత స్థాయి , పరస్పర సంప్రదింపులు జరుగుతాయని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. పొరుగు దేశాలతో మైత్రి విధానంలో నేపాల్ భారత్ కు ప్రాధాన్యతా భాగస్వామి అని మంత్రిత్వ శాఖ

పేర్కొంది. ఈ పర్యటన ద్వైపాక్షిక సహకార పురోగతిని చర్చించడానికి , సమీక్షించడానికి ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత పెంపొందించడానికి అవకాశం కల్పిస్తుందని కూడా తెలిపింది. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ ఆహ్వానం మేరకు ఆర్జూ మన దేశంలో పర్యటిస్తున్నారు. **(NSD)**

**IMA- PM LETTER :** ఆర్‌జి కర్ వైద్య కళాశాలో జరిగిన సంఘటనపై భారత వైద్య సంఘం- వైద్య సిబ్బందిపై హింసను నిరోధించేందుకు కేంద్రం ఒక చట్టాన్ని తీసుకురావడంతో జోక్యం చేసుకోవాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మో దీకి లేఖ రాసింది . ఆసుపత్రులను సేఫ్ జోన్‌లుగా ప్రకటించాలని , తప్పనిసరిగా భద్రతాపరమైన అర్హతలు ప్రాధాన్యత అంశంగా కల్పించాలని డిమాండ్ చేసింది. నిర్దిష్ట కాలవ్యవధిలో ఈ కేసులో సత్వర న్యాయం చేయాలని అభ్యర్థించింది. బాధిత కుటుంబానికి తగిన పరిహారం ఇవ్వాలని కోరింది. **(NSD)**

**BJP OFFICE-BEARERS MEET :** బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుల సమావేశం నిన్న న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పార్టీ సభ్యత్వ నమోదు,సంస్థ గత ఎన్నికలు, అదే విధంగా రానున్న శాసనసభ ఎన్నికల కోసం సన్నద్ధతపై చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, రాష్ట్రాల ఇన్చార్జిలు, కో ఇన్చార్జిలు, రాష్ట్రాల పార్టీ అధ్యక్షులు, బిజెపి సంస్థాగత కార్యదర్శులు తదితరులు హాజర య్యారు. లోక్ సభ ఎన్నికల తర్వాత తొలి అతిపెద్ద BJP జాతీయ కార్యవర్గ సభ్యుల సమావేశం ఇదే కావటం గమనార్హం. **(NSD)**

**J&K POLL** : జమ్మూ కాశ్మీర్, హర్యానా శాసనసభ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల సంఘం ప్రకటించింది. జమ్మూ కాశ్మీర్ లో సెప్టెంబర్ 18 మొదలుకొని మూడు దశల్లో పోలింగ్ జరగనుండగా , హర్యానాలో అక్టోబర్ 1న ఒకే దశలో ఎన్నికలు జరుగుతాయి . రెండు రాష్ట్రాలకు కలిపి అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది . జమ్మూకాశ్మీర్ లో సెప్టెంబర్ 18న మొదటి విడత జరగనుండగా , సెప్టెంబర్ 25న రెండో విడత, అక్టోబర్ 1న మూడో విడత పోలింగ్ జరగనుంది . 90 శాసన సభ స్థానాలున్న జమ్మూ కాశ్మీర్ లో మొత్తం 87 లక్షల ఓటర్లు ఉన్నారు. బిజెపి, కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి, అప్ని పార్టీ, డెమొక్రెటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ, సిపిఐఎం తో పాటు సాధారణ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను స్వాగతిస్తున్నారు. కాగా, తుది ఓటర్ల జాబితాను ఈనెల 20న ప్రకటిస్తారు. **(NSD)**

**MONKEYPOX :** దేశంలో ఒక్క మంకీ పాక్స్ కేసు కూడా నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ

తెలిపింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజారోగ్యంలో మంకీ పాక్స్ పై ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో న్యూ ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య మంత్రి జెపి నడ్డా నిన్న మంకీ పాక్స్ వ్యాధి దాని ముందస్తు నివారణ సన్నద్ధతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యాధి రాకుండా తీసుకోవలసిన చర్యలు , ఒకవేళ వ్యాధి నమోదైతే అది ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో చర్చించారు. విమానాశ్రాయాలు, ఓడరేవుల లో ఆరోగ్య బృందాలను ఏర్పాటు చేసి అవసరమైన టెస్ట్ లు చేయాలని నిర్ణయించారు. **(NSD)**

**GOPINATH INDIAN ECONOMY :** 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆశించిన దాని కంటే ఎక్కువగా భారత్ అభివృద్ధి దిశగా అడుగులు వేసిందని అంతర్జాతీయ ద్రవ్య నిధి మొట్టమొదటి డిప్యూటి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గీతా గోపినాధ్ చెప్పారు. 2027 నాటికి భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని ఆమె అన్నారు. రాబోయే 5-6 సంవత్సరాల్లో దేశంలో మిలియన్ల అదనపు ఉద్యోగాల ఆవశ్యకత ఉందని గీతా గోపినాధ్ పేర్కొన్నారు. ద్విచక్ర వాహనాలతో పాటు ఇతర వస్తువుల వాడకంలో వినియోగదారులు పెరుగుతున్నారని ఆమె చెప్పారు. ఆటో మొబైల్ తయారీ రంగంలో ద్విచక్ర, త్రిచక్ర తో పాటు ప్రయాణికులను చేరవేసే వాహనాలు గడిచిన నెలలో 24 లక్షల 37 వేల యూనిట్ల తయారీ జరిగిందని ఆమె తెలిపారు. **(NSD)**

**BADMINTON - JUNIOR C'SHIPS :** చైనాలోని చెంగ్డూలో ఎల్లుండి నుంచి ప్రారంభమయ్యే ఆసియా అండర్-15, అండర్- 17 జూనియర్ ఛాంపియన్‌షిప్‌లకు భారత బ్యాడ్మింటన్ అసోసియేషన్- 39 మంది క్రీడాకారుల జట్టును పంపింది. 2025లో భారత్ ఆతిథ్యమివ్వనున్న ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌కు పలు పతకాలు సాధించి, జట్టును పటిష్టం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. గౌహతిలో సన్నాహక సమావేశం తర్వాత భారత జట్టు నిన్న చెంగ్డూకు బయలుదేరింది. అండర్- 17 విభాగంలో జ్ఞానదత్తు , తన్విరెడ్డి అండ్లూరి, అండర్-15 విభాగంలో శ్యామ్ బిండిగనవిలే , తన్వీ పత్రి సారథ్యం వహి స్తారు. షైనా మణిముత్తు బాలికల U-17 సింగిల్స్, డబుల్స్ రెండింటిలోనూ ఐక్యశెట్టితో పోటీపడుతుంది. గత ఎడిషన్‌లో చెంగ్డూలో జరిగిన ఛాంపియన్‌షిప్స్ లో భారత్ ఒక స్వర్ణం, ఒక రజతం, ఒక కాంస్యం గెలుచుకుంది. **(NSD)**

**CHINA OLYMPIC :** చైనాలోని బీజింగ్ లో జరి గిన 17వ అంతర్జాతీయ ఎర్త్ సైన్సెస్ ఒలంపియాడ్ లో భారత విద్యార్థి బృందానికి రెండు స్వర్ణ పథకాలు , రెండు రజత పథకాలు , మూడు కాం స్య పథకాలు లభించాయి. ఆగస్టు 8 నుండి 16 వరకు జరిగిన ఈ ఈవెంట్లో నలుగురు సభ్యులు గల భారత బృందంలో గుజరాత్, కేరళ , ఛత్తీస్ గ డ్, రాజస్థాన్ కి చెందిన విద్యార్థులు ఉన్నారు . వీరు మూడు విభాగాల్లో ఈ

పథకాలు సాధించారు . దేశానికి పథకాలు అందించిన విద్యార్థుల బృందాన్ని భూ విజ్ఞాన శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అభినందించారు . పరిశోధన విద్యా శిక్షణ వ్యవస్థీకరణ మొదలగు అంశాల ఆధారంగా అంతర్జాతీయ విద్యార్థులు పాల్గొనే కార్యక్రమంగా ఈ ఓలంపియాడ్ గుర్తింపు పొందింది. **(NSD)**

**RUSSIA-EARTHQUAKE :** రష్యా తూర్పు తీరంలో 7.0 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు అమెరికా భూభౌతిక సర్వే తెలిపింది. భారత కాలమానం ప్రకారం ఈరోజు తెల్లవారుజామున ఈ భూకంపం సంభవించింది. 1.81 లక్షల జనాభా కలిగిన పెట్రోపావ్‌లోవ్స్క్-కమ్‌చాట్‌స్కీకి 88 కిలోమీటర్ల దూరంలో 48 కిలోమీటర్ల లోతులో భూప్రకంపనలు సంభవించాయి. **(NSD)**

**NEPAL FM - INDIA VISIT :** Nepal's Minister for Foreign Affairs, Dr. Arzu Rana Deuba, will arrive in India today on a five-day official visit, at the invitation of External Affairs Minister Dr S Jaishankar. In a statement, Ministry of External Affairs (MEA) said, this visit aligns with the tradition of regular high-level exchanges between India and Nepal. The MEA noted that Nepal is a priority partner in India's Neighbourhood First policy. The visit will provide an opportunity for both nations to discuss and review the progress of bilateral cooperation and to further advance their ties, it added. Nepal's Foreign Ministry in a statement announced that Dr. Deuba will hold meetings with Dr Jaishankarher to discuss matters of mutual interest aimed at strengthening Nepal-India relations and promoting cooperation.

**IMA- PM LETTER :** The Indian Medical Association (IMA) has written to Prime Minister Narendra Modi regarding the incident at RG Kar Medical College and has sought his intervention to bring a central law to check violence against healthcare personnel. The IMA has demanded that the security protocols of all hospitals should be in lines with airports. It also demanded that hospitals be declared as safe zones, with the first step being mandatory security entitlements. In its letter, the IMA has requested for meticulous and professional investigation of the crime within a specific timeframe and prompt justice. Additionally, the IMA has called for appropriate and dignified compensation for the bereaved family and has asked for improved working conditions for doctors.

**BADMINTON - JUNIOR C'SHIPS :** Badminton Association of India has sent a team of 39 players to the Asia Under-15 and Under -17 Junior Championships in Chengdu, China, commencing Tuesday. The team aims to win multiple medals and build a strong foundation for the 2025 World Junior Championship, which will be hosted by India. The Indian team departed for Chengdu yesterday after a preparatory camp in Guwahati. The squad will be led by Gnana Dattu and Tanvi Reddy Andluri in the U-17 category, and Shyam Bindiganavile and Tanvi Patri in the U-15 category. Shaina Manimuthu will compete in both the girls' U-17 singles and doubles with Aikya Shetty.In the last edition of the championships held in Chengdu, India won one gold, one silver, and one bronze.

**RUSSIA-EARTHQUAKE :** A 7.0 magnitude earthquake has hit the eastern coast of Russia, the US Geological Survey (USGS) reported. The quake struck early this morning local time, with its epicenter over 88 kms from Petropavlovsk-Kamchatsky, a city with a population of around 1.81 lakh. The earthquake occurred at a depth of over 48 kms. The epicentre was monitored at 52.8 degrees north latitude and 160.15 degrees east longitude.

**RAJNATH VISIT :** Defence Minister Rajnath Singh will inaugurate a new state-of-the-art Maritime